మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 10 మార్చి 2025 | పేజీలు : 8


### వచ్చే ఎన్నికల్లో

# బీసీ ముఖ్యమంత్రి అవుతారు

## రెడ్డి రాజ్యానికి కాలం చెల్లింది : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న




మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం లో వచ్చే ఎన్నికల్లో బిసి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం తీన్మార్ మల్లన్న టీమ్ ఆధ్వర్యంలో క్రౌన్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన బిసి రాజకీయ చైతన్య సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.పాలమూరు గడ్డపై పుట్టిన సింహం ఎర్ర సత్యంను అగ్రవర్ణకులాలే మట్టు పెట్టాయని ధ్వజమెత్తారు.పాలమూరు జిల్లా వాసులైన ఎంపీ,ఎమ్మెల్యేలు తమ స్వలాభం కోసం ఎన్ని పార్టీలైన మారుతారని అన్నారు.తీన్మార్ మల్లన్నకు రెడ్డిల ఓట్లు వద్దు అనే దమ్ముంది కానీ రెడ్డిలకు బిసిల ఓట్లు వద్దనే దమ్ముందా అని ప్రశ్నించారు.జనాభాలో 60 శాతం వున్న బిసిలకు దామాషా ప్రకారం పదవులు కావాలని తెలిపారు.కొడంగల్ లో రేవంత్ రెడ్డి ఎలాంటి ఉద్యమం చేయలేదన్నారు. మిగతా 2లో




### మంచినీటి శుద్ధి కేంద్రానికి

# భూమిపూజా చేసిన గద్వాల ఎమ్మెల్యే



గద్వాల మేజర్ న్యూస్: గద్వాల జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం దగ్గర అమృత్ స్కీం లో భాగంగా 5 ఎమ్మెల్టి నీటి శుద్ధి నూతన మంచినీటి పథకానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి. గద్వాల నియోజకవర్గ ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండగా 40 సంవత్సరాల ముందు చూపును దృష్టిలో పెట్టుకుని ప్రజలకు మంచినీటి సౌలభ్యం కోసం ఐదు కోట్లతో మంచినీటి శుద్ధి కేంద్రానికి భూమి పూజ చేయడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గద్వాల పట్టణానికి సమీపంలోని నది అగ్రహారంలో మంచినీటి శుద్ధి కేంద్రానికి భూమిపూజా చేయడం చాలా ఆనందంగా ఉంది గద్వాల పట్టణానికి మంచినీరు అందించడం ఈ పథకం ముఖ్య ఉద్యేశమని పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొళాయి ద్వారా నీరు అందించడం ముఖ్యోద్దేశం. ప్రస్తుతం గద్వాల పట్టణానికి 2 ఎమ్మెల్టీ ల నీరు అందుబాటులో ఉంది కొత్తగా పెరుగుతున్న పట్టణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని 5 ఎమ్మెల్టీల మంచినీటిని అందుబాటులోకి తీసుకోనివచ్చి మిగతా 2లో

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్




మక్తల్ మేజర్ న్యూస్ మండల పరిధిలోని మాద్వార్ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కృషితో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా స్థానిక ఎస్సీ కాలనికి 7 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్ కుమార్ మాట్లాడుతూ.. గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎక్కడ కూడా సిసి రోడ్లు వేయలేని పరిస్థితి అని. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 14 నెలలలోనే ఎమ్మెల్యే శ్రీహరి కృషితో మాద్వార్ కి ఇప్పటిదాకా 190 మీటర్ల సీసీ రోడ్డులు 13 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది అని.భవిష్యత్తులో మాధ్వార్ గ్రామానికి ఇంకా చేయాల్సింది చాలా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కట్ట సురేష్ గుప్తా, మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి, వడ్ల సత్యనారాయణ, బొంబాయి శంకరప్ప, బుడబోయి బాలు, వడ్ల నరసింహ, స్థానిక మాజీ వార్డ్ మెంబర్ జి.రామకృష్ణ ఆర్ఎంపి, బాట రాజు, ప్యాట సౌరప్ప,ఎర్రం కొల్ల, లక్ష్మయ్య, చిన్నూరు, హనుమంతు,కర్నె బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలు బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టాలి : సిఐటియు




నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: మహిళలు బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు. ఆదివారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర జరిగిన మహిళా దినోత్సవ సభలో వారు మాట్లాడారు. జర్మనీ విప్లవ కారిని సోషలిస్టు నాయకురాలు క్లారా జెట్ కిన్ ప్రతిపాదన ప్రకారం డెన్మార్క్ సదస్సులో 1910లో మార్చి 8 ని మహిళా దినోత్సవం జరపాలని నిర్ణయం జరిగిందని తెలిపారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం, మెప్మాబి ఆర్బి ,ఐకెపి బివివో ఏ ఎన్ఆర్ఈజీఎస్ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిలో పనిచేస్తున్న మహిళలను ప్రభుత్వాలే శ్రమ దోపిడీ గురిచేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా సాధికారత, సమానత్వం గురించి గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వాలు ముందు శ్రామిక మహిలకు కనీస వేతనం 45వ లేబర్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల మేరకు 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాటివిటీని అమలు చేయాలని పారితోషికం పేరుతో ఆశలను శ్రమ దోపిడీ నుండి విముక్తి చేసి కనీస వేతనం 18 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే ?3,000 గౌరవ వేతనం చాలా అన్యాయమైనదని వారికి కనీస వేతనం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ప్రకారం 10 వేలు అందివ్వాలన్నారు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులందరికీ ప్రసూతి సెలవులు అమలు చేయాలని మహిళలపై హింస దాడులను ఆపాలని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాలో ఆషా వర్కర్ పై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్మికులను కట్టు బానిసత్వం నెట్టే నాలుగు కార్మిక కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నేత కళావతి మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకురాలు యాదమ్మ తదితరులు మాట్లాడారు ఈ కార్యక్రమములో వివిధ సంఘాల నాయకులు రాధిక మమత,పార్వతి మున్వర్, నాంచారమ్మ, చంద్రకళ,భాగ్యమ్మ, అశ్విని, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు

# మారుతీ నగర్‌లో పవర్ బోర్ పనులు ప్రారంభం

**నీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు : కార్పొరేటర్ శ్రవణ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసు కుంటున్నట్లు కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ తెలిపారు. డివిజన్ పరిధిలోని మారుతీ నగర్ శివాజీ పార్క్ లో 5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించను న్న పవర్ బోర్ పనులను ఆయన ప్రారం భిం చారు. అదే విధంగా మారుతీనగర్ కమ్యూ నిటీ హాల్ ఆవరణలో పాడైపోయిన బోరును రిపేర్ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరే టర్ శ్రవణ్ మాట్లాడుతూ...శివాజీ పార్క్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటానని అయితే స్థానికులు తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంఘ సభ్యులు పంజాల హరినాథ్ గౌడ్, ఆనంద్, అనిల్, జై కృష్ణ, శంకర్, బాలకృష్ణ, మహేంద ర్, కోటి,సాయి,రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి పరిశోధకులు డా. పబ్బతి శ్రీకృష్ణను స్ఫూర్తిగా తీసుకోవాలి

**▸▸ తెలంగాణ, ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్, బక్కిని వెంకటయ్య,**

**▸▸ సుప్రీం కోర్ట్ న్యాయవాది, వడ్లమూరి కృష్ణస్వరూప్.**

సైఫాబాద్, మేజర్ న్యూస్: ఉస్మానియా యూనివర్సిటీ, జెనెటిక్స్ విభాగంలో డాక్టరేట్ పొందిన, పబ్బతి శ్రీకృష్ణను సన్మానించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కిని వెంకటయ్య,దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు. సుప్రీంకోర్టు న్యాయవాది, వడ్లమూరి కృష్ణ స్వరూప్. సైఫాబాద్ లోని ఏజీ ఆఫీస్ ఎదురుగా ఉన్న శాంతి చక్ర అపార్ట్మెంట్ లోని, డాక్టర్ అంబేద్కర్ రిసోర్స్ సెంటర్లో ఆదివారం జరిగిన సన్మాన కార్యక్రమంలో వారు అతిథులుగా పాల్గొన్నారు. ఈ.సందర్భంగా సాలువాలతో డా.పబ్బతిని సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరు ప్రాంతం లోని పేద ఎస్సీ కుటుంబం నుంచి ఉన్నత చదువులు చదువుకొని, యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన పబ్బతి శ్రీకృష్ణను వారు అభినందిం చారు. జెనెటిక్ రీసెర్చ్ స్కాలర్లు చాలా తక్కువ మంది డాక్టరేట్ పూర్తి చేస్తారని, అందులో పద్ధతి శ్రీకృష్ణ అగ్రగన్యు డని తెలియజేశారు. వీరు చేసిన పరిశోధనా ఫలాలు సమాజానికి అందాలంటే ప్రభుత్వాలు డాక్టర్ పొందిన పరిశోధనలకు ప్రోత్సహించాలని, వీరికి ఆర్థిక నిధులు సమకూర్చాలని, యూనివర్సిటీలో అధ్యాపక ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పబ్బతి శ్రీకృష్ణ కేవలం తన వ్యక్తిగత చదువు మీద దృష్టి పెట్టకుండా, సమస్త సమాజం యొక్క జీవన సామాజిక సమస్యలు పరిష్కారం కోసం. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం దళితుల ఐక్యత కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం వెలుగులో, స్వర్గీయ పివి రావు పోరాట స్ఫూర్తితో ప్రజలకు సేవా దృక్పథంతో, ప్రస్తుతం పనిచేయడం అభినంద నీయమన్నారు. ఇలాంటి మేధావుని శ్రీ పబ్బతి శ్రీకృష్ణ, తల్లి ఉషమ్మ సమాజానికి మంచి సోషల్ రీసెర్చ్ పరిశోధకుడ్ని అందించారని కొనియాడారు. కేవలం యూనివర్సిటీలో డాక్టర్ పట్టాలు పొందినంత మాత్రాన ఉపయోగ ఉండదని వాటి ఫలాలు సమాజానికి ప్రజల జీవన ప్రమాణాల మెరుగు కోసం పరిశోధన ఫలాలు అందినప్పుడే సార్ధ కత ఉంటుందన్నారు. పబ్బతి శ్రీకృష్ణ ఆలోచనలు పరిశోధనలు ప్రస్తుత ఆధునిక సమాజానికి చాలా అవసరం అన్నారు. డాక్టర్ అంబేద్కర్ చూపించిన జ్ఞాన మార్గంలో సమతా సమాజ స్థాపన కోసం ఆయన స్ఫూర్తితో జీవన. పోరాటంలో మరింత పరిశోధన విజ్ఞానం సమాజానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత తరుణంలో విద్యార్థి యువత అంతా పబ్బతి శ్రీ కృష్ణను స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటపతి. తెలంగాణ నుంచి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు. మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నక్క దేవేందర్ రావు సీనియర్ జర్నలిస్టు ఉపేంద్ర,ఆల్ ఇండియా సమతా సైనిక దళ్ నాయకులు నాగర్ కర్నూలు పాలమూరు జిల్లాలకు చెందిన పలువురు కళాకారులు ఓయూకి చెందిన విద్యార్థి ఉద్యమ నాయకులు. మాల మాదిగ సంఘాల నాయకులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## పబ్బతి శ్రీకృష్ణ సమాజానికి ఆదర్శం : తెలంగాణా రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ .చైర్మన్ బక్కిని వెంకటయ్య.




సైఫాబాద్ / మేజర్ న్యూస్: పబ్బతి శ్రీకృష్ణ సమాజ అభ్యున్నతికి చేస్తున్న సేవలు వేల కట్టలేనివని, తెలంగాణ, ఎస్సి, ఎస్టీ, కమిషన్ చైర్మన్, బక్కిని వెంకటయ్య కొనియాడారు. జెనెటిక్స్ విభాగంలో, ఓ.యూ నుండి, డాక్టరేట్ %లాఎణ% సాధించిన పబ్బతి శ్రీకృష్ణను హైదరాబాద్ లోని శాంతి చక్ర అపార్ట్మెంట్ డాక్టర్ అంబేద్కర్ రిసార్ట్స్ కేంద్రం లో ఆయన సన్మానించిన అనంతరం మాట్లాడుతూ, సమాజం లోని సమస్యలపై పోరాటం చేస్తూ జనటిక్ విభాగం లో గుండె నెప్పి లాంటి గొప్ప అంశాలపైన పీహెచ్డీ చేయడం చాలా అద్భుతం అని అయన పేర్కొన్నారు. శ్రీకృష్ణ అంబేద్కర్ వాదాన్ని ఒక వైపు బతికిస్తూ సైన్స్ లో ఇలాంటి పరిశోధన చేయడం సమాజానికి ముఖ్యంగా దళిత బహుజన యువతకు ఆదర్శం అని వెంకటయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో

దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు. సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్,ప్రొపెసర్ వెంకటదాసు, రిటైర్ ప్రొఫెసర్ వెంకటరాజ్యం, సీనియర్ జర్నలిస్ట్ ఇంద్రవెల్లి రమేష్, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణా అధ్యక్షులు దాసరి లక్ష్మణ్, తార అధ్యక్షులు డాక్టర్ దాసరి రంగా, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ ను సాలువాలతో, పూల మాల లతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరు ప్రాంతం నుంచి పేద ఎస్సీ కుటుంబం నుంచి ఉన్నత చదువులు చదువుకొని యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన పబ్బతి శ్రీకృష్ణను వారు అభినందించారు. జెనెటిక్ సోఫారంలో దళితభట్లను చెందిన రీసెర్చ్ స్కాలర్లు చాలా తక్కువ మంది డాక్టరేట్ పూర్తి చేస్తారని అందులో పద్ధతి శ్రీకృష్ణ అగ్రగన్యు డని తెలియజేశారు. వీరి చేసిన పరిశోధన ఫలాలు సమాజానికి అందాలంటే ప్రభుత్వాలు డాక్టర్ పొందిన పరిశోధనలకు ప్రోత్సహించాలని వీరికి ఆర్థిక నిధులు సమకూర్చాలని యూనివర్సిటీలో అధ్యాపక ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పబ్బతి శ్రీకృష్ణ కేవలం తన వ్యక్తిగత చదువు మీద దృష్టి పెట్టకుండా సమస్త సమాజం యొక్క జీవన సామాజిక సమస్యలు పరిష్కారం కోసం. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం దళితుల ఐక్యత కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆలోచన విధానం వెలుగులో స్వర్గీయ పివి రావు గారి పోరాట స్ఫూర్తితో ప్రజలకు సేవా దృక్పథంతో ప్రస్తుతం పనిచేయడం అభినందనీయమన్నారు . ఇలాంటి మేధావుని శ్రీ పబ్బతి శ్రీకృష్ణ గారి తల్లి ఉషమ్మ గారు సమాజానికి మంచి సోషల్ రీసెర్చ్ పరిశోధకుడ్ని అందించారని కొనియాడారు. కేవలం యూనివర్సిటీలో డాక్టర్ పట్టాలు పొందినంత మాత్రాన ఉపయోగ ఉండదని వాటి ఫలాలు సమాజానికి ప్రజల జీవన ప్రమాణాల మెరుగు కోసం పరిశోధన ఫలాలు అందినప్పుడే సార్ధ కత ఉంటుందన్నారు. పబ్బతి శ్రీకృష్ణ ఆలోచనలు పరిశోధనలు ప్రస్తుత ఆధునిక సమాజానికి చాలా అవసరం అన్నారు డాక్టర్ అంబేద్కర్ చూపించిన జ్ఞాన మార్గంలో సమతా సమాజ స్థాపన కోసం ఆయన స్ఫూర్తితో జీవన. పోరాటంలో మరింత పరిశోధన విజ్ఞానం సమాజానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత తరుణంలో విద్యార్థి యువత అంతా పబ్బతి శ్రీ కృష్ణను స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటదాస్ . తెలంగాణ నుంచి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు. మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నక్క దేవేందర్ రావు సీనియర్ జర్నలిస్టు ఇంద్రవెల్లి రమేష్ గారు ఆర్గనైజర్ మాలమహానాడు సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సంకి ప్రసాద్ నాయకులు నాగర్ కర్నూలు పాలమూరు జిల్లాలకు చెందిన పలువురు కళాకారులు ఓయూకి చెందిన విద్యార్థి ఉద్యమ నాయకులు. మాల మాదిగ సంఘాల నాయకులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి అవుతారు




**మొదటిపేజీ తరువాయి...** రేవంత్ రెడ్డి రేషన్ కార్డు ఇస్తాం,ఇండ్లు ఇస్తామని చెప్పి మోసం చేస్తున్నారని,మీరు మాకు ఇవ్వడం కాదు,మేమే మీకు ఇస్తామని అన్నారు. తనకు ఎన్ని డబ్బులు ఆశచూపినప్పటికీ దేనికి లొంగకుండా బీసీ నినాదం కోసం కొట్లాడుతున్నానని పేర్కొన్నారు. జనాభాలో 8 శాతం వున్న మీరు మమ్మల్ని పాలిస్తే 2 కోట్ల జనాభా వున్న బీసీలు ఎలాంటి పరిపాలన చేయాలో చేసి చూపిస్తామని దుయ్యబట్టారు.పాలమూరు బీసీలు ఎర్ర సత్యమన్న, పండుగ సాయన్న వారసులమని చెప్పారు..వచ్చే ఎన్నికల్ జిల్లాలో 12 మంది బీసీ నాయకులు అసెంబ్లీలో అడుగుపెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంఘం సూర్యారావు, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి ముదిరాజ్,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, బీసీ జాక్ నేతలు ఒట్టే జానయ్య యాదవ్, శంకర్,మైత్రి యాదయ్య, బుగ్గన, వివిధ కుల సంఘాల నాయకులు,ప్రజాసంఘాల నాయకులు,విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి శుద్ధి కేంద్రానికి

## భూమిపూజా చేసిన గద్వాల ఎమ్మెల్యే



**మొదటిపేజీ తరువాయి...** 40 సంవత్సరాల వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని తెలిపారు.గద్వాల పట్టణానికి ఎట్టి పరిస్థితిలో నీటి అవసరాలకు ఇబ్బంది లేకుండా నిర్మించి ప్రతి ఇంటికి కొళాయి నీరు అందించడమే అంతిమ లక్ష్యమని అభివృద్ధిలో రాజి పడే సమస్యే లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్లు మురళి, దౌలు, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, నరహరి గౌడ్, శ్రీనివాసులు, నాయకులు అగ్రహారం ఆంజనేయులు, సాయి శ్యామ్ రెడ్డి, బంగి సుదర్శన్, ధర్మ నాయుడు, గంట రమేష్, రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్,గువ్వల గోపాల్, శ్రీనివాసులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్ తో ఆరోగ్య సమస్యలు దూరం : ప్రొ. ఘంటా చక్రపాణి

**స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్సిటీలో “ఫిట్ ఇండియా” - “పింక్ సైక్లోథాన్” ర్యాలీ**

హైదరాబాద్, మేజర్ న్యూస్,(సిటీ ప్రతినిధి):మహిళలు క్రమం తప్పకుండా సైకిల్ తొక్కడం అలవాటు చేసుకుంటే శారీరకంగా ధృడంగా ఉండడమే కాకుండా ఆరోగ్యకరంగా ఉంటారని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర యువజన వ్యవహారాలు – క్రీడల మంత్రిత్వ శాఖ, యూజీసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న “ఫిట్ ఇండియా”లో “మహిళల క్రీడా వారోత్సవాల్లో” భాగంగా డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో “పింక్ సైక్లోథాన్” (సైకిల్ ర్యాలీ) ఆదివారం క్యాంపస్ లో నిర్వహించారు.

విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు ప్రత్యేకంగా సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలనా భవనం నుంచి ప్రారంభమైన ర్యాలీ సైన్స్ బ్లాక్ మీదగా అకాడమిక్ భవనం నుంచి అంబేద్కర్ విగ్రహం, రోడ్ నెంబర్ 45 లోని ప్రధాన గేటు వరకు వెళ్లి, తిరిగి పరిపాలనా భవనం వరకు ర్యాలీ జరిగింది. వందకు పైగా విద్యార్థినులు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న అందరికీ ప్రత్యేక సర్టిఫికెట్స్ అందించనున్నట్లు అధికారులు ప్రకటించారు.

## భారత విప్లవ ఉద్యమ నేత కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగించాలి

### సిపిఐ(ఎం ఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, జమ్మిచేడు కార్తీక్,బీరెల్లి దానయ్య



గద్వాల మేజర్ న్యూస్: విప్లవ మేధావి ప్రతిఘటన ఉద్యమ దళపతి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవన్న 9వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గద్వాల జిల్లా కార్యాలయం లో కామ్రేడ్ రవన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ, ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా, కార్యవర్గ సభ్యులు.జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పిండిప్రోలు గ్రామంలో పుట్టి విద్యార్థి దశలోనే తిరుమలాయపాలెం మండలంలో భూస్వాములకు. పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడారని, ఈ దేశంలో ఉన్నటువంటి అర్ధ వలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించి ఆ స్థానంలో వ్యవసాయక విప్లవాన్ని ఇరుసుగా చేసుకుని కార్మిక వర్గ నాయకత్వాన నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని భావించి అందుకు దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాయే సరియైన మార్గమని, అది ప్రతిఘటన ఉద్యమ సిద్ధాంత అవగాహనతోనే వీలవుతుందని 1968లో అజ్ఞాతంలోకి వెళ్లాడు. గోదావరి లోయ పరివాహ ప్రాంతంలో ఆత్మరక్షణ దళాలు ఏర్పాటు చేసి ఆ దళాలకు అధిపతిగా ఉంటూ పేదలకు లక్షలాది ఎకరాలు భూములు పంచడం జరిగింది అన్నారు. ఆనాడు పార్టీలో అతివాదులకు, అవకాశవాదులకు, చీలిక వాదులకు, వ్యతిరేకంగా పార్టీని ఆయన జీవితాంతం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గానే ఐక్యంగా పార్టీని కాపాడారని, అంతేకాదు దేశంలో ప్రజలు ఎదుర్కొన్నటువంటి సమస్యలు పరిష్కారం కావాలంటే పార్టీకి ప్రజా సంఘాలు ఉండాలని ప్రజా సంఘాలు పెట్టి ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి విద్యా,, వైద్యం, పంటలకు గిట్టుబాటు ధరలు, విద్యా రంగ సమస్యలు, కార్మిక సమస్యలు, భూ సమస్యలు తాగునీటి కోసం, సాగునీటి కోసం ప్రాజెక్టుల నిర్మాణం కోసం అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. రవన్న ఎంచుకున్న కర్తవ్యాన్ని పరిపూర్తి చేయటం కోసం న్యూ డెమోక్రసీ కార్యకర్తలు ముందుకు కదలాలని అలా కదిలిన రోజే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో.. మాజీ ఉప సర్పంచ్ ఇమ్మానియేల్, రామాంజనేయులు, జార్జి పరశురాముడు, నాగరాజు, దాన కిషోర్ ,ప్రసాదు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ శాంత కుమార్‌ను పరామర్శించిన కేంద్రమంత్రి బండి సంజయ్

### -పలువురు రాష్ట్ర బీజేపీ నాయకులు



మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ : బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్ తండ్రి బండారి లక్ష్మణ్ అకాలమరణ వార్త తెలుసుకొని కేంద్ర మంత్రి బండి సంజయ్ శాంత కుమార్ ను ఆదివారం జిల్లాకేంద్రంలోని తన నివాసంలో పరామర్శించారు.బండారు లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.శాంతకుమార్ నివాసానికి రాష్ట్ర బీజేపీ నాయకులు,జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,మనోహర్ రెడ్డి,ఎస్ .కుమార్,శ్రీవర్ధన్ రెడ్డి ,నామోజీ,ఎం ఎల్సీ తీన్మార్ మల్లన్న,సత్య యాదవ్,విశ్వ హిందూ పరిషత్ నాయకుడు యాదిరెడ్డి,వివిధ జిల్లాల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ఇంజమ్మ అవ్వ గుడి ప్రారంభోత్సవం

### - కన్నుల పండుగగా జరుపుకున్న గ్రామస్తులు - ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ జడ్పీటీసీ,జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు-బాసు శ్యామల,హనుమంతు నాయుడు





గద్వాల మేజర్ న్యూస్: గద్వాల నియోజకవర్గం గట్టు మండలం ఇందువాసి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ ఇంజమ్మ అవ్వ గుడి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ జడ్పీటీసీ,జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు-బాసు శ్యామల,హనుమంతు నాయుడు హాజరై,ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి,అమ్మవారి ఆశీస్సులను పొందారు. అంతక ముందు, గ్రామస్తులు వారికి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.
అనంతరం, బాసు హనుమంతు నాయుడు దంపతులను గ్రామస్తులు పార్టీ నాయకులు శాలువా,పూల మాల లతో ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.
ఇంజమ్మ అవ్వ ఆశీస్సులతో నియోజకవర్గంలో ప్రజలందరు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. రైతులు అభివృద్ధి చెందాలి పాడి పరిశ్రమ పరంగా అన్ని రంగాలలో గ్రామం అభివృద్ధి చెందాలని బాసు హనుమంతు నాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవాబుపేట్ మేజర్ న్యూస్: అక్రమంగా ఇసుక తరలిస్తున్న టాక్టర్ ను,పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం,మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో,చాకలిపల్లి గ్రామం నుండి కొండాపూర్ వైపు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్ లో ఇసుక తరలిస్తున్న,చిన్న మేఘ్యు నాయక్ తండాకు చెందిన గోన్యను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




నవాబుపేట్ మేజర్ న్యూస్: మండల కేంద్రంలో గల జిల్లా ఉన్నత పాఠశాల 2006-07 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, ఆదివారం మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిలుగా ఉపాధ్యాయులు ఆనంతప్ప, తులసీచారి,కృష్ణయ్య,శాంతరెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 2006-07బ్యాచికి చెందిన పూర్వ విద్యార్థులు మాడేమోని శివ,పోమాల చంద్రకాంత్,కుమ్మరి రాజ్,శేఖర్, సంతోష్, ఆనంద్,బిందు,కీర్తన,నవిత,స్వరూప,అరుణ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని దాహార్తిని తీర్చిన మాజీ ఎంపీటీసీ



మద్దూరు మేజర్ న్యూస్ : వేసవిలో ప్రజలకు నీటి సమస్య కొరతను ఆదివారము రోజు కొత్తపల్లి మాజీ ఎంపిటిసి చెన్నప్ప కొత్తపల్లి మండల కేంద్రంలోని ఊర చెరువులో ఉన్నటువంటి బోరు బావిలో మోటర్ బిగించి తన సొంత డబ్బులతో రిపేరు చేయించి నీటి సమస్యను తీర్చారు దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## వేరుశనగ క్వింటాలుకు గరిష్ట ధర 6969



కల్వకుర్తి మేజర్ న్యూస్ : కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం వేరుశనగ క్వింటాలుకు గరిష్ట ధర 6969, మద్యాంతర ధర 6312, కనిష్ట ధర 5206 ధర పలికింది. మార్కెట్ యార్డ్ కు 113 మంది రైతులు 608 క్వింటాల వేరుశనగను మార్కెట్ లో విక్రయించారు, మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో రైతులకు మధ్యాహ్న భోజనం, తాగునీటి సదుపాయం కల్పించారు.

## కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నా అధికారులు - బాధితుల ఆవేదన

నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :నారాయణపేట పట్టణంలోని పళ్ల బుర్జు నల్ల చెరువు నాలా ఆక్రమనను అడ్డుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు.నల్ల చెరువు కాల్వ సర్వే నెంబర్లను690,690/ఆ,699,లలో పక్కనుంచి వెళుతుందని తెలిపారు.పక్కనే సర్వే నెంబర్ 700,701లో దినేష్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి నాలాను కబ్జా చేసి మూసి వేశారని బాధితులు ఆశప్పా,డి.నర్సింహులు,కే.రాములు,ఉసేనమ్మ,మంగలి గోపాల్,గుత్తి రమేష్ గత ఏడాది సెప్టెంబర్ 30న ప్రజా వానిలో అలాగే అక్టోబర్ 14,28 తేదీలలో కలెక్టర్ కు విన్నవించారు.అయితే రెండు సార్లు కలెక్టర్ నోటీసు పంపినా స్పందన లేకపోగా మూడోసారి నేరుగా ఇరిగేషన్ అధికారులకు ఇచ్చి రశీదు తీసుకు రావాలని ఆదేశించినా ఫలితం లేదన్నారు.ఇప్పటికైనా చర్యలు తీసుకుని నాలా కబ్జాను అరికట్టి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు

# దేశంలో స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలి

## సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. వెంకట్రాంరెడ్డి





మక్తల్ మేజర్ న్యూస్ దేశంలో రోజురోజుకు స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలని, మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, మహిళలకు అసెంబ్లీ, పార్లమెంట్లో వెంటనే రిజర్వేషన్లు అమలు చేయాలని పట్టణ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన శ్రామిక మహిళా దినోత్సవ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. వెంకట్రాంరెడ్డి డిమాండ్ చేశారు. దేశాన్ని భారత మాత గా భూమిని భూ మాత గా దేవతలను దుర్గా మాత గా స్త్రీలను పొగడ్తలతో ముంచెత్తడమే తప్ప వారి హక్కుల కొరకు పాలకులు కృషి చేయడం లేదన్నారు. మణిపూర్ లో బాలికల్ని నగ్నంగా ఊరేగించిన ఘటన ఉన్నావో బాలికని అత్యాచారం, హత్య ఘటన దేశంలో మహిళల దీనస్థితికి అద్దం పడుతున్నాయి. ప్రస్తుతం దేశంలో కేంద్రంలో పరిపాలిస్తున్న ప్రభుత్వం సాంప్రదాయాల పేరుతో మతం పేరుతో మహిళల్ని అణిచి ఉంచే ప్రభుత్వం అన్నారు. గతంలో న్యూయార్క్ నగరంలో జరిగిన పోరాట స్ఫూర్తితో వచ్చినటువంటి మార్చి 8 దినాన్ని పోరాట దినంగా మనం పరిగణించి మహిళలంతా ఐక్యంగా తమ హక్కుల కొరకు ఉద్యమించాలన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజు మాట్లాడుతూ.. మహిళలందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల్ని సాధించుకోవాలని కనీస వేతనాన్ని సాధించుకోవాలని అన్నారు. ఆశ వర్కర్స్ యూనియన్ అమీనా బేగం, సుజాత, ఎస్ పార్వతమ్మ, వెంకటలక్ష్మి, వెంకటమ్మ, గోవిందమ్మ, యశోద, ఇందిరమ్మ, ఆర్పీ యూనియన్ నాయకురాలు ఎన్ జ్యోతి గౌడ్, అంగన్వాడి ఎస్. మంజుల నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# వాగులో చెక్ డ్యాములు ఏర్పాటు చేయాలి



మాగనూరుమేజర్ న్యూస్... మండలంలోని పెద్దవాగుపై చెక్కు డ్యాములు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. పెద్దవాగులో ప్రతి సంవత్సరము ఇసుకరీచుల ద్వారా మరియు రాత్రి సమయంలో అక్రమ ఇసుక రవాణా ద్వారా ఇసుక తరలివెలడంతో వాగులో ఇసుక లేకపోవడంతో నీటిమట్టం తగ్గిపోయి వాగులో వేసుకున్న రైతుల యొక్క చేతిపంపు బోర్లు నీరందక వేసవి పంటలు ఎండిపోతున్నాయని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దవాగుపై సంఘం బండ బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉంది వర్షాకాలంలో గేట్లు తెరిచి దిగువకు నీరు వదిలిన సమయంలో వృధాగా నీరు కృష్ణానదిలో కలుస్తుంది వాగుపై చెక్కు డ్యాములు ఏర్పాటు చేస్తే చెక్ డ్యామ్ లో నీరు నిల్వ ఉండి రైతు పంట పొలాలకు మరియు గ్రామాలకు మంచినీటి సౌకర్యం కలుగుతుందని మండల ప్రజలు అంటున్నారు. కావున అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని వాగులో చెక్ డ్యాములు ఏర్పాటు చేసి రైతులను, ప్రజలను ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పవిత్ర మాసాన మహనీయులకు ఘన నివాళి అర్పిద్దాం

## గడ్డంపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మయ్య



తెలకపల్లి మేజర్ న్యూస్ :తెలకపల్లి మండలం పరిధిలోని ఆదివారం గడ్డంపల్లి గ్రామంలో జిల్లా స్వేరోస్ జాయింట్ సెక్రెటరీ మిద్దె ధర్మరాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట భీమ్ దీక్ష వాల్ పోస్టర్ ని విడుదల చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గడ్డంపల్లి మాజీ సర్పంచ్ మిద్దె లక్ష్మయ్య మాట్లాడుతూ మహనీయుల చరిత్రలు,వారి త్యాగాల ఆలోచన విధానాలను ప్రస్తుత సమాజాన్ని చైతన్య పరుస్తూ జ్ఞాన సమాజాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు భీమ్ దీక్ష జరగనున్నట్టు తెలియజేశారు,నేలకొండపల్లి ఖమ్మం జిల్లాలో జరగబోయే భీమ్ దీక్ష ప్రారంభ సభకి జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని కోరారు...ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్,సంపత్ కుమార్, వంగూరు మండల అధ్యక్షులు దార్ల కాశన్న,కొమ్ము రమేష్, బాలస్వామి,ఎర్రోళ్ల మశయ్య,చాకలి బాలస్వామి, కొమ్ము ఉషన్న,మిద్దె వెంకటయ్య,పి సుధాకర్,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.లి

# తిరుమలయ్య గుట్టపై ప్రత్యేక పూజలు

## ముగిసిన తిరుమల కొండ ఉత్సవాలు





లింగాల, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లింగాల శివారులోని చెన్నోని చెరువు సమీపంలో ఉన్న తిరుమలయ్య గుట్టపై వెలిసిన తిరుమలేశుని కొలుస్తూ మూడు రోజుల పాటు నిర్వహించిన తిరుమల కొండ ఉత్సవాలు ఆదివారం లాంచనంగా అశేష భక్తజనం ప్రత్యేక పూజలు చేయడంతో ముగిసాయి. ఎంతో ప్రసస్తి కలిగి పూర్వకాలం నుండి తిరుమలయ్య గుట్టపై వెలసిన మహిమాన్వితుడైన తిరుమలేషుడికి ఆరాధిస్తూ బల్మూరు, లింగాల, అచ్చంపేట, నాగర్ కర్నూల్, తెలకపల్లి మండలాల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు ఊరేగింపుగా తిరుమలేషుని ఉత్సావ విగ్రహాన్ని గుట్ట వద్దకు చేర్చారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఆనాదిగా వస్తున్న సంప్రదాయం ప్రకారం శనివారం రాత్రి తిరుమలయ్య గుట్ట దిగువ భాగాన చేరుకొని హరినామ కీర్తనలు, భజనలు చేస్తూ జాగరణ చేశారు. ఆదివారం తెల్లవారుజామున భక్తిశ్రద్ధలతో భక్తుల అతి కష్టం మీద తిరుమలయ్య గుట్ట నెక్కి స్వామివారి సన్నిధానంకు చేరుకొని భక్తీశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. పూజారి సత్యనారాయణ ఆధ్వర్యంలో తిరుమలేశునికి అభిషేకాలు, కుంకుమార్చన, అఖండ దీపారాధన, ధూప దీపాల మధ్య పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సత్యనారాయణ, రఘునందన్ వెంకటనారాయణ, భాస్కర్, స్వామి, శ్రీశైలం, చంద్రమౌళి, మన్యం,డాక్టర్ రమాకాంత్, బాలస్వామి, ఉమాపతి, క్రాంతి, అశోక్, శ్రావణ్ ,విజయ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆపద్బాంధవుడు డీ ఎన్ ఆర్



ఊర్కొండ, మేజర్ న్యూస్:పేదల ఆపద్బాంధవుడు డిఎన్ఆర్ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడిక జంగారెడ్డి, అనిల్ యాదవ్ అన్నారు. మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చిన్న వెంకటయ్య బైకు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో మాధారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా రూ.5000/- అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపద అంటే నేనున్నానంటు మండలంలోని ప్రజలకు ఆపద్బాంధవుడిగా, తనకు తోచిన సహాయం చేస్తూ ముందుకు వెళుతున్న డిఎన్ఆర్ సేవలను మండల ప్రజలు కొనియాడుతున్నారు ఈ కార్యక్రమంలో నాయకులు జంగారెడ్డి, ఆంజనేయులు, సుజీవన్ రెడ్డి, అనిల్, రవి, శ్రీకాంత్, శ్రీను, వంశీ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# వెంకటేశ్వర కలర్ జిరాక్స్ షాప్ పూజ కార్యక్రమలో హాజరైన బి.యస్.కేశవ్

గద్వాల మేజర్ న్యూస్: గద్వాల జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ సమీపంలో గల వెంకటేశ్వర కలర్ జిరాక్స్ షాప్ పూజ కార్యక్రమలో బి.యస్.కేశవ్ హాజరై షాప్ యజమాని ప్రవీణ్ కుమార్ కీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా యువత స్వయం ఉపాధివైపు మొగ్గు చూపాలన్నారు వాప్యార రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయాన్ని తమ స్తోమతకు తగ్గ వాప్యారాలు చేపట్టి క్రమేపి తమ వ్యాపారాన్ని దిన దిన అభివృద్ధి చేసుకోవాలన్నారు.



# నూతన వధువుకు తాళి, మెట్టెలు వితరణచేసిన కొండా దంపతులు



మక్తల్ మేజర్ న్యూస్ పట్టణ కేంద్రంలో వెలిసిన శ్రీ మల్లికార్జున దేవాలయంలో జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులు సాయిరాం, ఇందిరలను ఆదివారం కొండా విజయ్ కుమార్ దంపతులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. అనంతరం, వారు నూతన నిరుపేద వధువు ఇందిరకు తాళి, మెట్టెలు బహుకరించారు. ఈ సందర్భంగా కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ...వివాహం అనేది ఒక పవిత్రమైన బంధం. సాయిరాం, ఇందిరలు ఒకరికొకరు తోడుగా ఉంటూ, ఆదర్శ దంపతులుగా నిలవాలని, వారి జీవితం ఆనందంగా, అన్యోన్యంగా సాగాలని కోరుకుంటున్నాము అని అన్నారు. వధూవరులు సాయిరాం, ఇందిరలు కొండా విజయ్ కుమార్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. వారి ఆశీర్వాదాలు తమకు ఎంతో విలువైనవని అన్నారు.

# మాజీ సర్పంచ్ రామ్ నారాయణకు పితృవియోగం



మదనాపురం మేజర్ న్యూస్ :మదనపురం మండలకేంద్రనికి చెందిన మాజీ సర్పంచ్ రామనారాయణ తండ్రి చంద్రమౌళి శెట్టి అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ నాయకులు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ,మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్ ,అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్ ,మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ , బాలకృష్ణ,మాజీ మార్కెట్ డైరెక్టర్ వెంకటేష్,బోయ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న హత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుదాం




వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ : వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం (%ూాఔ%) , ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (%ఖజ×%) ఆధ్వర్యంలో 114వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం కామ్రేడ్ కృష్ణవేణి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు.

ఈ సదస్సుకు ముఖ్య వక్తగా పిఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ దేశంలో జనాభాలో సగం ఉన్న మహిళల పై నిత్యం ప్రేమ పెళ్లిళు చేసుకున్న వధూవరువులను పరువుహత్యల పేరుతో హత్యలు చేయడం ఘోరమైన చర్యని అభివర్ణించారు ఐదు సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల ముసలి వాళ్ళు వరకు ఎంతోమంది అత్యాచారాలకు బలి కావడం సిగ్గుచేటన్నారు. స్త్రీలని రక్షించవలసిన ప్రభుత్వాలు అసమర్థత వల్ల మహిళలపై జరుగుతున్న గోరాలు చెప్పనలవికాదు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఆర్మీ పోలీసు నేవీ ఆకాశంలో పురుషులతో పోటీపడుతూ అనేక రంగాల్లో రాణిస్తున్న మహిళలు వివక్షకు గురి కావడం ప్రభుత్వాల అసమర్ధులకు నిదర్శనం అన్నారు. స్త్రీలు అటు కుటుంబాన్ని, ఉద్యోగాలను నిర్వహిస్తూ మరోపక్క కొద్దిమంది స్త్రీ సంపాదించిన వాటిపై ఆధిపత్యం పురుషుల చలాయించడం జరుగుతా ఉంది. చిన్న ఉద్యోగం నుంచి ఉన్నత ఉద్యోగుల వరకు ఏదో రూపంలో స్త్రీలు వివక్షతకు గురవుతూనే ఉన్నారు. వీటిని అరికట్టాల్సిన ప్రభుత్వాలే నిమ్మకు నీరు ఎత్తినట్టుగా చూసి చూడనట్టుగా పురుషాధిక సమాజంతో ఆలోచించడం బాధ కలిగిస్తుంది అన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే సోషల్ మీడియాని అరికట్టకపోవడం వల్ల రోజు వాటిలో అశ్లీల దృశ్యాల వల్ల చిన్న పిల్లల సైతం చెడిపోతున్నడానికి కారణం అవుతున్నది మద్యం ఏరులై పారుతున్న తాగిన వారు అనేకమంది స్త్రీలపై అనేక ఆగాయిత్యాలకు పాల్పడ్డ సంఘటనలు నిత్య కృత్య కావడం శోచనీయం మన్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో స్త్రీలు సంఘటితంగా ఐక్యంగా పోరాటాల ద్వారానే స్త్రీల హక్కులు చట్టాలు కాపాడుకోవాలి ఉంచుతాం. ఆ వెలుగులోనే మహిళలంతా ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ నాయకత్వాన పోరాడాల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా అధ్యక్షుడు పి.అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆనాటి స్త్రీల పోరాటం పనిగంటలు తగ్గించాలని, సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని స్త్రీలకు స్వేచ్ఛ స్వతంత్రం కావాలనే పోరాటాలు ఉద్యమాలు చేస్తే అనుచుతుల భాగంగానే మహిళలు అమరులయ్యారు అన్నారు. ఆనాటి పోరాటమే నేటి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడదన్నారు. మహిళలు వేతనాల పెంపు కోసం కార్మిక చట్టాల సాధన కోసం మహిళా చట్టాల అమలు కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సబ్ డివిజన్ కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళలు ఐక్యంగా ఉద్యమించినప్పుడే సమానత్ ఏర్పడుతుందని కోరారు. ఈ కార్యక్రమంలో గోవిందమ్మ , పద్మ , నాగమ్మ , దేవమ్మ శ్యామలమ్మ , సఫియా బేగం , వెంకటమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ జర్నలిస్ట్ శ్యాంసుందర్ ప్రథమ వర్ధంతి వేడుకలు



కోయిల కొండ, మెజర్ న్యూస్: కోయిల కొండ మండల మాజీ ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ శ్యాంసుందర్ అనారోగ్యంతో మృతి చెంది సంవత్సరం కావడం వలన ఆదివారం ప్రథమ వర్ధంతి ని కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి విలేకరులు , ప్రజాప్రతినిధులు ,మిత్రులు వెళ్లి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వార్త రామకృష్ణ, ఆంధ్రప్రభ కిరణ్ ,సూర్య మల్లికార్జున్ గౌడ్ ,సాక్షి పవన్ కుమార్ గౌడ్ ,తోటి మిత్రులు. శ్రీనివాసులు .రఘు. భీమయ్య .బాలరాజ్ గౌడ్. రామస్వామి. సురేష్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి



రాజాపూర్ మేజర్ న్యూస్ : రాయపల్లిలో పిచ్చకుంట్ల శ్రీశైలం కూతురు గీతాంజలి వివాహానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులకు స్ప్రింక్లర్లు పంపిణీ



నవాబుపేట్ మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం నందు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 71మంది రైతులకు ఆదివారం సబ్సిడీ(75శాతం ప్రభుత్వం భరిస్తుంది,25శాతం రైతులు చెల్లించాలి)కింద స్ప్రింక్లర్లు,పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల హార్టికల్చర్ అధికారి మహేందర్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,మైసమ్మ చైర్మన్ మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రయ్య,కొల్లూరు వాసు యాదవ్,మైనుద్దీన్,తిమ్మాయపల్లి మాజీ సర్పంచ్ రాములు యాదవ్,రమేష్ గౌడ్,రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు నీలకంఠ, కొల్లి నర్సింలు,చిర్పసత్యం,బంక ఆంజనేయులు,బంక వెంకటయ్య,మరికంటి నరసింహులు,బంక శ్రీనివాస్ గోపాల్ యాదవ్,లక్ష్మణ్ యాదవ్ వివిధ గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దేపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



నవాబుపేట్ మేజర్ న్యూస్: జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశానుసారం ఆదివారం మండల పరిధిలోని దేపల్లి(ఇందిరమ్మ ఇండ్ల నమూనా)గ్రామంలో103ఇండ్లకు ఎంపీడీవో జయరాం నాయక్,హౌసింగ్ డిఈ నరసింహులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించి,ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేపల్లి వెంకటేష్ గౌడ్,వాసు యాదవ్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మైనుద్దీన్,రమేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు నీలకంఠ,దేపల్లి మాజీ సర్పంచ్ రాములు,కొల్లి నరసింహులు,చిర్ప సత్యం,రాములు యాదవ్,లక్ష్మణ్ యాదవ్ పంచాయతీ కార్యదర్శి,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బీజేపీ నాయకుడు



అడ్డాకుల, మేజర్ న్యూస్ : అడ్డాకుల మండల పరిధిలోని కందూరులో మహమ్మద్ రఫీ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. కాగా బీజేపీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ ఆదివారం మృతదేహానికి నివాళి అర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5000 ఆర్థిక సాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో ఖదీర్, రహూఫ్, మహమ్మద్ సమ్మద్, అన్వర్ తదితరులు ఉన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




కోయిలకొండ మేజర్ న్యూస్: 2008- 2009 సంవత్సరానికి చెందిన 10వ తరగతి బ్యాచ్ మండలంలో ఉన్న సూరారం గ్రామపంచాయతీ లోని పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో అనుభూతుల గురించి తెలియపరచుకున్నారు. అదేవిధంగా పూర్వ విద్యార్థులు ఏ ఏ రంగాల్లో స్థిరపడ్డారు ఒకరికి ఒకరు తెలియపరచుకున్నారు. అనంతరం చదువు చెప్పిన ఉపాధ్యాయులు నాగరాజు ,శ్రీపాల్ రెడ్డి ,చంద్రకళ ,అలివేలును పూర్వ విద్యార్థులు శాలువులతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థుల బృందం పాల్గొన్నారు

# చేపల వేటకు వెళ్లి గిరన్న అనే వ్యక్తి మృతి

### 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



మదనాపురం మేజర్ న్యూస్ : మదనాపురం మండలం రామన్ పాడు గ్రామానికి చెందిన గిరన్న అనే వ్యక్తి తెల్లవారుజామున నాలుగు గంటలకు రామన్ పాడ్ రిజర్వాయర్ లోని చేపలు పట్టేందుకు వెళ్లాడు చేపల వల కాళ్ళకు చుట్టుకోవడం వల్ల ఊపిరాడక నీటిలో మునిగిపోయి చనిపోయాడు. విషయం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సంబంధిత అధికారులు తహసిల్దార్ ను మరియు వనపర్తి డిఎం అండ్ హెచ్ ఓ కు ఫోన్ చేసి త్వరగా పోస్టుమార్టం అయ్యే విధంగా చూడగలరని చెప్పగా అధికారులు, ఎస్సై శేఖర్ రెడ్డి హుటాహుటిన వనపర్తి హాస్పిటల్ కు చేరుకొని దగ్గరుండి పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదనాపురం మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, చర్లపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, మదనాపురం మండల నాయకులు వడ్డె కృష్ణ, మహదేవన్ గౌడ్,చాపల శ్రీధర్ రెడ్డి, సందు మాసన్న, మేకల వెంకటస్వామి,జె.రాఘవరెడ్డి మేస్త్రి రంగన్న, ఈట రంగన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం



గండీడ్ మేజర్ న్యూస్: సాలార్ నగర్ గ్రామంలో 5 లక్షల రూపాయల ఎంపీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా గండీడ్ మండల బిజెపి అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ నిధులతో గ్రామాలలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని నిధులతో గ్రామాల అభివృద్ధి చేపడుతామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించే విధంగా ప్రతి బిజెపి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గండీడ్ మండల బిజెపి అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,ఉపాధ్యక్షులు భద్రేశ్వర్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సంటెమ్ వెంకటయ్య,బూత్ అధ్యక్షులు కృష్ణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు

# విద్యా రంగానికి బడ్జెట్లో 30% నిధులు కెటాయించాలి



- విద్యారంగ అభివృద్ధితోనే ఫాసిజాన్ని నిరోధించగలం.
- సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ.
- ఐక్య ఉద్యమాలతో విద్యారంగాన్ని కాపాడుకుందాం.
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్.

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయె బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఆదివారం హిమాయత్ నగర్, రాజ్ బహదూర్ హాల్ యందు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశానికి ముఖ్య అథితిగా సెంట్రల్ యూనివర్సిటీ ప్రొ. లక్ష్మినారాయణ హాజరయ్యారు, వారితో పాటు వివిధ విద్యార్ధి సంఘాల నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్బంగా లక్ష్మినారాయణ గారు మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కెటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజం ముందుకు వెళ్ళాలంటే విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం వుందని అన్నారు. ధనిక రాష్టంగా చెప్పుకునే తెలంగాణ, విద్యారంగంలో చివరి స్థానంలో వుందని తెలిపారు. ప్రజా పాలకులమని అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, గత పాలకుల మాదిరిగా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయోద్దని హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల మూసివేతను నిలిపివేసి,మౌళిక సౌకర్యాలు పెంపొందించాలన్నారు. ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. రానున్న బడ్జెట్లో విద్యా రంగానికి అధిక నిధులు కెటాయించి, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్. మూర్తి మాట్లాడుతూ... తెలంగాణలో నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని అన్నారు. ఎస్ టి యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించి, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ.. పాలక ప్రభుత్వాలు విద్యావ్యవస్థలో ఉన్న లోపాలను సరిచేయకుండా ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నారు. పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ.. రాష్టంలో అనేక విద్యారంగ సమస్యలు ఉన్నవి, సమస్యలు పట్టించుకోవడంలో కాంగ్రెస్ పాలకులకు చిత్తశుద్ధి లేదన్నారు. పి డి ఎస్ యు (జార్జిరెడ్డి) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేయకుండా, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నదని ఆరోపించారు. పి డి ఎస్ యు (విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి విజయ్ కన్నా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసింది. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తరహాలో వ్యవహరిస్తున్నదని ఎద్దేవ చేసారు. సమావేశంలో ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రానున్న బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోతే, అన్ని వర్గాల వారిని సమీకరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని తెలియజేయడం జరిగింది.

ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు గ్యార నరేష్, రఘురామ్ , రెహమాన్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినీకాంత్, ఎస్ టి యు నాయకులు శంకర్ , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సామిడి వంశీవర్ధన్ రెడ్డి, ఎండీ అన్వర్, రాష్ట్ర నాయకులు హరీష్, అరుణ్, శ్రావణి , వెంకటేష్, అశ్విన్ , వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి మధురానగర్ లో శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...

## ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన జగదీశ్వర్ గౌడ్

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ సూచించారు. ప్రజలకు సేవచేయడంలో, సమాజ సేవలో శ్రీ కృష్ణా యూత్ ఎల్లప్పుడూ ముందడుగు వేస్తుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తమ అంతిమ లక్ష్యం అని, శ్రీ కృష్ణ యూత్ సభ్యులు ఎప్పుడూ ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు. శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మధుర నగర్ లో ఉచిత కంటి పరీక్షలు, వైద్యం, మందుల పంపిణీ నిర్వహించారు. ఈ క్యాంప్‌కు ముఖ్య అతిథిగా హాజరైన జగదీశ్వర్ గౌడ్ క్యాంపును ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు.రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. కుటుంబ పోషణలో భాగంగా రోజు కూలి పనులకు వెళ్లి సరైన ఆహారం లేక ఈ కాలుష్యం వలన రోగాల బారిన పడుతున్నారని, అలాంటి వారికి వెన్నుదన్నుగా శ్రీ కృష్ణా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా



వైద్య సేవలు అందించడం చాలా గొప్ప పరిణామం అని అన్నారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరూ మద్యపానానికి దూరంగా ఉండాలని చెడు అలవాట్లకు బానిసలు కాకుండా తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే స్పందిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ గౌడ్, యాదగిరి, శశాంక్ రావు, వెంకటేష్ గౌడ్, నర్సింగ్ రావు, మూర్తుజా, గోపాల్, సంగమేష్, నర్సింహ, దేవేందర్, కిరణ్, శివ, లడ్డు, సాయినాథ్, నవీన్, దిలీప్, చిన్న, సాయి, గిరి, రాకేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మృతికి కారణమైన ముగ్గురి రిమాండ్

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 09)

ఆమనగల్లు మండలం పులిగోనిపల్లి తండాకు చెందిన బాణావత్ దేవి ని అవమానించి ఆత్మహత్యకు కారణమైన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పులుగోనిపల్లి తాండ కు చెందిన బుజ్జి కూతురు ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. ఆ వివాహానికి పక్కింటి వారైనా బాణావత్ దేవి వారి కుటుంబ సభ్యులే కారణమని తరచూ దూషిస్తూ అవమానించి, చిత్రహింసలకు గురి చేసినట్లు ఆయన వివరించారు. అందుకు మానసిక వేదనకు గురైన దేవి శుక్రవారం ఇంట్లో పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు చెప్పారు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆమె ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఆయన తెలిపారు. దేవీ మృతికి కారణమైన బుజ్జి, జెన్య, తార్యా లను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై చెప్పారు.

# కూలి డబ్బులకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 09):కూలి డబ్బులు తీసుకురావడానికి ఇంటి నుండి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం జల్ పల్లి మున్సిపాలిటీ, వాది యే ముస్తఫా ప్రాంతంలో నివాసం ఉంటున్న సమీనా భర్త ఇబ్రహీం (30) ఈ నెల 7న ఉదయం 7:30 గంటలకు తన స్నేహితుడు షబ్బీర్ నుండి కూలీ డబ్బులు తీసుకురావడానికి ఇబ్రహీం ఇంటి నుండి వెళ్ళాడు. కానీ అతను తన ఇంటికి ఇప్పటివరకు తిరిగి రాలేదు. దీంతో భార్య సమీనా తన భర్త స్నేహితుడిని అడగగా, తన భర్త ఇక్కడికి రాలేదని చెప్పాడు. తన భర్త గురించి ఆమె చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న అన్ని ప్రదేశాలలో వెతికిన ప్రయోజనం లేకపోవడంతో సమీనా తన భర్త ఆచూకీ కోసం పహాడీ షరీఫ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ మీర్పేట్ బ్రాంచి 12వ వార్షికోత్సవ వేడుకలు




బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 09): మీర్పేట్ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ బ్రాంచ్ లోని 12వ వార్శికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ పాఠశాలలో 12వ వార్షికోత్సవ స్కూల్ యజమాన్య కె. ఎస .వి సుధాకరు ఆధ్వర్యంలో ఘనంగా అంగరంగ వైభవంగా వార్షికోత్సవా ఉత్సాహాలు జరిగాయి. ఈ వేడుకలకి ముఖ్య అతిదిగా జిల్లా ఎక్స్ జెడ్పి చైర్మన్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్తలకు నీతి విలువలతో కూడిన ఉన్నత చదువులను సొంత ప్రోత్సాహంతో ముందుకు సాగాలని కోరారు.ముఖ్య అతిదితో పాటు విద్యా సంస్థల చైర్మెన్ కె ఎస్ వి సుదాకర్, డీన్ శ్రవణ్ కుమార్ రెడ్డి , డెరెక్టర్ సృజనీరెడ్డి వనస్థలిపురం ప్రినిపాల్ కే.సంత్ మాట్లాడుతూ... విద్యార్థులకు దిశా నిర్దిశ అలాగే సమయ స్ఫూర్తి తో మెలగాలని సూచించారు. అందురు విద్యార్దులు చాలా ఉత్సాహంగా 12వ వార్షికోత్సవ వేడుకులలో పాల్గొని వారి నృత్యాలు, స్క్రిప్టులు జనాలను ఆకట్టుకున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ యజమాన్యం ఉపాధ్యాయ ఉపాధ్యాయులు మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్త రావులకోళ్ల రాజు ఆత్మహత్య

## – దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పలువురు రాజకీయ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 09): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడి సోదరుడు హిమగిరినగర్ కాలనీ ఫేస్ 2 అధ్యక్షుడు సామాజిక కార్యకర్త రావులకోళ్ల రాజు ఆదివారం ఉదయం తన నివాసంలో ఆత్మహత్య చేసుకున్నారు. రావులకోళ్ల రాజు మృతికి పలు రాజకీయ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోమవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

# అఖిల భారత పద్మశాలి మహాసభకు తరలిన బీజేఎంసీ పద్మశాలి కులస్తులు





గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 09): నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న అఖిల భారత పద్మశాలి మహసభకు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌కు చెందిన పద్మశాలి కులస్తులు బీజేఎంసీ పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ నేత ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బైక్ ర్యాలీతో బయలుదేరారు. ఈ సందర్భంగా అంకం శ్రీనివాస్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో బీజేఎంసీలో పద్మశాలి కులస్తులు ఐక్యతను చాటి చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాపోలు అశోక్ నేత, జక్కు దుర్గేష్ నేత, గాజుల అనంతస్వామి, గద్దె శంకరయ్య, గాజుల రమేష్, సతీష్, అశోక్, దాసరి రమేష్, సందీప్, రెడ్డప్ప, నామాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ ఆంజనేయ స్వామి దేవాలయంలో ... ప్రతి ఆదివారం హన్‌మాన్ చాలీసా పారాయణం





పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 09): చిన్నారి బాలబాలికలల్లో భక్తి భావాలను అభివృద్ధి చేయాలనే అక్ష్యంతో విశ్వహిందు పరిషత్ ఏకల్ విద్యాలయ అధ్వర్యంలో ప్రతి ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో హన్‌మాన్ చాలీసా పారాయణం నేర్పించడం జరుగుతుందని హన్‌మాన్ దేవాలయ భక్తులు తెలియచేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సనాతన భారతీయ సంసృతిలో భాగమైన రామాయణం, భారతం , మహభారతం భగవద్గీత తదితర పవిత్ర గ్రంధాలపై అవగాహణ కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.బాల్య ధశ నుండే నైతిక, మానవీయ ,భక్తి , సేవ భావాలను నేర్పడం వలన పిల్లలు మంచి బాటల్లో సాగుతూ జీవితంలో మంచి బావాలతో పాటు దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు. పిల్లలకు ఇలాంటి కార్యక్రమాల వలన భాషపై పట్టు ఉచ్చారణలో స్పష్టత ఏర్పడుతుందని పలువురు తెలియచేశారు. అంతేగాకుండా చదువుల పట్ల కూడ శ్రద్ధ కలుగుతుందన్నారు.అందుకే పెద్దేముల్ మండలంలోని ఆంజనేయ దేవాలయంలో గత రెండు వారాల నుండి హన్‌మాన్‌చాలీసా పారయణం నేర్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు పాల్గోన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలువురు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రీటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పూరుగూర్తి మోహన్‌రెడ్డి, సార విద్యాసాగర్, దాసరి నర్సిములు, వడ్ల రాములు , నల్ల వెంకటరెడ్డి , సార ఆశోక్ ,వడ్ల రాజు తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# రోడ్డు తవ్వకాల్లో పురాతన విగ్రహం లభ్యం

బొంరాస్‌పేట్, మార్చి 9 (మేజర్ న్యూస్): బొంరాస్‌పేట్ మండలంలోని ఎన్కెపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం సీసీ రోడ్డు వేసేందుకు జేసీబీ సహాయంతో చదును చేస్తుండగా ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో రోడ్డుపై పురాతన విగ్రహం లభ్యమైంది. దీంతో గ్రామస్థులు విగ్రహానికి జలాభిషేకంతో పూజలు నిర్వహించారు. పలువురు గ్రామ దేవత విగ్రహమని, మరి కొంత మంది ఆంజనేయస్వామి ప్రతిరూపమని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.

# ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి

★ రూ. 5లక్షల యన్‌ఆర్‌ఈజీఎస్ సీసీ రోడ్డును ప్రారంభం చేసిన కాంగ్రెస్ నాయకుడు మల్లప్ప



పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 09): తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతుందని మాజీ సర్పంచ్ భర్త, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మల్లెశం అన్నారు. అదివారం పెద్దేముల్ మండల బండమీదిపల్లి గ్రామంలో రూ.5 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో మంజురైన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండమీదిపల్లి గ్రామానికి పెద్ద ఎత్తున ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మరిన్ని నిధులు మంజురు చేయడం జరుగుతుంద న్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హమి ప్రకారం గ్రామాలల్లో అభివృద్ధి పనులు దశల వారిగ పనులు చేయడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్యే ప్రత్యేక చోరువతో గ్రామాలు, పల్లెలు రూపురేఖలు మారబోతున్నాయన్నారు. మాట ఇస్తే తప్పకుండా పని చేసే నాయకుడు మన ఎమ్మెల్యే అన్నారు. పెద్దేముల్ మండలానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వార పెద్ద ఎత్తున నిధులు మంజురయ్యాయని తెలియచేశారు. జిల్లాలోని వెనుక బడిన తాండూరు ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పల్లెల్లో ఉన్న సమస్యలను ఒక దాని వెంబడి ఒకటి తీర్చటం జరుగుతుందన్నారు. ప్రతి పల్లెను అభివృద్ధి చేయాలన్న ఉద్దెశంతో ప్రతి గ్రామంలో లక్షల రుపాయలతో సీసీ రోడ్లు పనులు ప్రారంభం అయ్యాయని తెలియచేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బెన్నూర్ రాములు, నత్తి పండరి , రాంచెందర్ , చిరంజీవి,మల్లెశం, పరమేశ్వర్, నరేష సంగప్ప, రాములుతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# నేడు మోమిన్ పేట్‌లో విద్యుత్ అంతరాయం



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 09)ః మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో నేడు విద్యుత్ అంతరాయం కలుగుతుందని మోమిన్ పేట్ మండల విద్యుత్ శాఖ అధికారి ఏఈ వెంకటేష్ తెలిపారు. మేక వనం పల్లి, మేక వనం పల్లి తండా, అమ్రది కలాన్, అమ్రాధి కుర్దు, పాత కోల్కుంద, రావుల పల్లి, బుర్గు పల్లి, కాస్లాబాద్, రాళ్ళ గుడుపల్లి, సోమ్ల నాయక్ తండా, లచ్చ నాయక్ తండా, మేట్య నాయక్ తండా, గోవిందా పూర్, మల్ల రెడ్డి గూడ, రాంనాథ్ గుడు పల్లి, మోరంగా పల్లి, దుర్గం చెరువు వేల్చల్, కేసరం, పల్లేగుట్ట తండా, ఇజ్రా చిట్టెం పల్లి, సయ్యద్ అలీ పూర్, ఎన్కెపల్లి గ్రామాలలో మధ్యానం 2.00 గం.ల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. ఈ విద్యుత్ వినియోగదారలు సహకరించాలన్నారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్ ఉపవాస దీక్షలు




కొడంగల్, మార్చి 9 (మేజర్ న్యూస్): పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలను ముస్లింలు భక్తి శ్రద్ధలతో చేపడుతున్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ఉపవాస దీక్షలు చేపడుతూ మస్జీద్‌లలో దీక్షలు విరమిస్తున్నారు. నెల రోజుల పాటు తెల్లవారుజాము కంటే ముందే అన్న పానీయాలు స్వీకరించి, సూర్యాస్తమయం వరకు రోజు మొత్తంలో మంచి నీళ్లు సైతం తీసుకోకుండా ఉపవాస దీక్షలు కొనసాగిస్తారు. సాయంత్రం ఇఫ్తార్ సమయంలో మస్జీద్‌లలో ఉపవాస దీక్షలు విరమిస్తూ తరావీ నమాజ్ (ప్రత్యేక ప్రార్థనలు)లో పాల్గొంటారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కొడంగల్ పట్టణంలోని జామే, మక్కా, ఇబ్రహీమియా, మదర్సా అరబియా మస్జీద్‌లలో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

# మోమిన్ పేట్ నూతన సీఐగా జి. వెంకట్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 09)ః మోమిన్‌పేట్ నూతన సిఐగా జి వెంకట్ ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు మోమిన్ పెట్ సీఐగా పనిచేసిన సీఐ నవీన్ కుమార్ డిసిఆర్‌బి వికారాబాద్ కార్యాలయానికి బదిలీ కాగా ఆయన స్థానంలో ఐజి కార్యాలయం నుండి బదిలీపై వచ్చిన జి వెంకట్ మోమిన్ పెట్ సీఐగా బాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోమిన్ పెట్ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తారని తెలిపారు.

# వివాహాది కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పట్నం



కొడంగల్, మార్చి 9 (మేజర్‌న్యూస్): కొడంగల్ పట్టణంలోని రెడ్డి బసిరెడ్డి గార్డెన్‌లో ఆదివారం జరిగిన ఈనాడు విలేకరి అనంత ప్రసాద్ కూతురి వివాహానికి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను మాజీ ఎమ్మెల్యే పార్టీ నాయకులతో కలిసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్,మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, నాయకులు మధుయాదవ్, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పరిగి డిఎస్పీ శ్రీనివాస్



పరిగి, మేజర్ న్యూస్ (మార్చి 09)ఃమదర్స్ ల్యాండ్ వెల్ఫేర్ సొసైటీ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై సంతోష్ కుమార్, ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయికుమార్, పరిగి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి జగన్. జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కాంత్ రెడ్డి. సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఘనముని శ్రీనివాస్,ఎజాస్, కార్యకర్త వెంకటస్వామి పాల్గొనడం జరిగింది.

# నూతన వధూవరులని ఆశీర్వదించిన దోమ మండల మాజీ సాగునీటి సంఘం మాజీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 09)ః దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామనికి చెందిన ఎరుపుల యాదయ్య తిమ్మాయిపల్లి ఎస్ జి గార్డెన్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దోమ మండల మాజీ సాగునీటి సంగం చైర్మన్ మధుసూదన్ రెడ్డి,దోమ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్, మాజీ ఎంపిటిసి విజయఆంజనేయులు , గ్రామ బి ఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రుక్మయ్య గౌడ్, ఎన్ కిష్టయ్య, ఎర్ర అంజయ్య, బి. బాలయ్య, ఎర్ర భీమయ్య, ఎం బిచ్చయ్య, పొట్ట సాయిలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం ఓల్డ్ విలేజ్‌లో భారీ దొంగతనం

## 16 తులాల బంగారం, 45 తులాల వెండి, రూ. 20,000 నగదు అపహరణ



కీసర మేజర్ న్యూస్, (మార్చి,9): నాగారం ఓల్డ్ విలేజ్‌కు చెందిన ప్రదీప్ కుమార్ కొప్పుల, తన కుటుంబంతో కలిసి మార్చి 8న శనివారం రాత్రి బీబీనగర్ పడమటి సోమారం శివాలయంకి వెళ్లారు. రాత్రి 8 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి వెళ్లగా, ఆదివారం రోజు (మార్చి 9) ఉదయం 8 గంటలకు తిరిగి వచ్చి చూడగా, ఇంటి తాళం విరగొట్టి ఉండడం గమనించారు.దొంగలు ఇంట్లోకి చొరబడి 16 తులాల బంగారం, 45 తులాల వెండి, రూ. 20,000 నగదు అపహరించినట్లు బాధితుడు ఫిర్యాదు చేశారు.సమాచారం అందుకున్న కీసర పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై కీసర ఇన్స్పెక్టర్ కస్పరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ, దొంగతనంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నాము. ఇంటి పరిసరాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలు పరిశీలిస్తున్నాం. త్వరలోనే నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. ఈ ఘటనపై స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి దొంగతనాలు పునరావృతం కాకుండా పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంటి వద్ద సీసీ కెమెరాలను పరిశీలించి, నిందితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# మదనాపురం నుండి మార్నింగ్ వాక్ ప్రారంభించిన రాష్ట్ర బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్

- అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజ చేసి మార్నింగ్ వాక్ ను ప్రారంభించిన రాచాల యుగేందర్ గౌడ్
- స్థానిక సమస్యలపై రాచాలకు వినతి పత్రం అందజేసిన ప్రజలు






మదనపురం మేజర్ న్యూస్ : మదనాపురం మండలం కేంద్రంలో మార్చి 9 నా ప్రారంభమయ్యే మార్నింగ్ వాక్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాచాల యుగేందర్ గౌడ్ కు అనేక స్థానిక సమస్యలపై ప్రజలు వినతి పత్రం అందించారు. మేజర్ గా మదనాపురం ఒక చెట్టు వాగు నిర్మాణం వెంటనే పూర్తిగా నిర్మాణం చేసి ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా మదనాపురం మండలంలో చుట్టుపక్కల గ్రామాలు వారానికోసారి జరగబోయే సంత మండల కేంద్రంలో జరగడం వలన వాహనదారులకు ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఆ యొక్క సంతను తహసిల్దార్ కార్యాలయం వెనుక భాగంలో ఖాళీ స్థలం ఉన్నది కాబట్టి సంతను అక్కడికి మార్చాలని కోరారు. సంత జరగడం వలన బస్సు సౌకర్యానికి బయట నుంచి పోవడం వలన ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుంది. మదనాపురంలో బస్టాండ్ లేకపోవడం వలన అక్కడక్కడ బస్ స్టాప్ దగ్గర బస్సు షెల్టర్లు నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా మదనపురం మండలానికి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లేనందున చుట్టుపక్కల ఉన్న గ్రామాల విద్యార్థులు వేరే మండలానికి పోయి చదువుకుంటున్నారు కావున మండలానికి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ కల్పించాలని ప్రజలు కోరారు. అదేవిధంగా మనపురం మండలంలో రైల్వే స్టేషన్ ఉన్నది కానీ ఇక్కడ ఎక్స్ప్రెస్ రైలు ఆగడం లేదు కనుక ప్రయాణికులు ప్రయాణం చేయాలంటే గద్వాల్ లేదా మహబూబ్నగర్ వెళ్లాల్సి వస్తుంది కనుక ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ కేంద్ర రైల్వే శాఖ మంత్రితో మాట్లాడి మదనాపురం రైల్వే స్టేషన్ లో ఎక్స్ప్రెస్లు నిలిపే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. మదనపురం మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మించాలని అన్నారు. అదేవిధంగా ఇక్కడ మండలం ఏర్పాటైన ప్రభుత్వ కార్యాలయం మాత్రం ఒకటి కూడా లేదు గత ప్రభుత్వం లాక కాకుండా ఈ ప్రభుత్వంలోనైనా ప్రభుత్వ కార్యాలయాలు భవనాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బీసీ పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షులు సయ్యద్ గూడూష, వనపర్తి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న, మదనాపురం మండల కన్వీనర్ నరసింహ యాదవ్, మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు,మొగిలన్న, పెంటన్న, అశోక్, వై రాజు, వెంకటేష్,మహేష్, అజీజ్, బాల్మియా, కాకి మహేష్, విష్ణు, మొగిలన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ ఇంజమ్మ అవ్వ గుడి ప్రారంభోత్సవంలో పాల్గొన్న సరిత







గద్వాల మేజర్ న్యూస్: గట్టు మండలం ఇందువాసి గ్రామం గరుడ స్థా%శీ%భ ప్రాణ ప్రతిష్టపన కార్యక్రమం లో పాల్గొన్న జెడ్పి మాజీ చైర్ పర్సన్ గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య శ్రీ శ్రీ శ్రీ ఇంజమ్మ అవ్వ గుడి లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.వారితో పాటు వెంకటస్వామి గౌడ్, బాలకృష్ణ, శ్రీనివాస్ గౌడ్,గట్టు మాబాషా, గౌస్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్ తిరుమలేష్ బలిగేరా బజారి, పెదొడ్డి రామక్రిష్ణ, అయ్యప్ప, బ్యోలగూడెం ఓంకార్, గట్టు మండల ముఖ్య నాయకులు, ఇందువాసి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నూతన వ్యవసాయ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలి..

## బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి



గద్వాల మేజర్ న్యూస్: గద్వాల పట్టణంలోని డికె.బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 8 వ్యవసాయ కళాశాలలు ఉండగా మరో మూడు నూతన వ్యవసాయ కళాశాలలు నిజామాబాద్, సూర్యాపేట, కొడంగల్ ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో దక్షిణాన చిట్టచివరి జిల్లా అయిన జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు 80% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తూ ఉన్నారు.జోగులాంబ గద్వాల జిల్లాలో దాదాపు ఏవి కూడా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ,ప్రస్తుత పాలకులు ఏది ఏర్పాటు చేయలేదు.

జోగులాంబ గద్వాల జిల్లా కృష్ణ, తుంగభద్ర నదుల మధ్య నాణ్యమైన సాగు పొలాలు కలిగినటువంటి ప్రాంతం.ఈ జిల్లా మీదుగా రెండు జాతీయ రహదారులు ఉండటంవల్ల ఇక్కడ తయారైన నాణ్యమైన విత్తనాలు అనేక రాష్ట్రాలకు వెళ్లే అవకాశం ఉంటుంది.దేశంలోని నాణ్యమైన విత్తనాలు పండించే నాణ్యత గల మట్టి జోగులాంబ గద్వాల జిల్లాలో కలదు. ఇక్కడ వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేసినట్లయితే అనేక పంటలకు నాణ్యమైన విత్తనాలు అనేక మంది రైతులకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది.

దేశంలోనే సుమారు 50% పైగా కాటన్ సీడ్ ఈ జోగులాంబ గద్వాల జిల్లాలో నే పండిస్తున్నారు. ఇక్కడ పండించిన కాటన్ సీడ్ దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల రైతులకు వెళుతుంది.నూతన వ్యవసాయ కళాశాల ఏర్పాటైనట్టయితే ఈ ప్రాంత రైతులకు అనేకమైన పంటలకు నూతన నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది.అలాగే రైతులకు అధునాతన వ్యవసాయ పరికరాలు తయారు చేయడం, ఉత్తమ వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, సేంద్రియ వ్యవసాయం పట్ల రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, వ్యవసాయ రంగంలో చీడపీడల నివారణ కోసం నేరుగా శాస్త్రవేత్తలను రైతులు కలవడం వంటి అనేక ప్రయోజనాలు ఈ ప్రాంత రైతులకు సమకూరుతాయి.అందువలన జోగులాంబ గద్వాల జిల్లాకు నూతన వ్యవసాయ కళాశాల మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ జోగులాంబ జిల్లా పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాము అని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లు డికె. స్నిగ్ధా రెడ్డి, రవి కుమార్ ఎక్బోటే, బిజెపి సినియర్ నాయకులు బండల వెంకట రాములు,దేవా దాస్, మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి,చెను గోనిపల్లి శ్రీను,డబ్బిలేటి నరసింహ,రాజు ,ప్రదీప్ తదితరులు ఉన్నారు.

# క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలో ప్రతిభ కనబర్చాలి



కల్వకుర్తి మేజర్ న్యూస్ :క్రీడాకారులు రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్స్ పోటీలో ప్రతిభ కనబరిచి జిల్లాకు పతకాలు తేవాలని ఎస్సై మాధవ రెడ్డి అన్నారు. ఈనెల 23వ తేదీన హైదరాబాద్ లోని ఔటర్ రింగ్ రోడ్ కొల్లూరు లో గల గాడియం స్పోర్టోపియ స్కూల్ లో తెలంగాణ స్టేట్ 4ఐ400మీ. ఛాంపియన్షిప్స్ పోటీలు నిర్వహించనున్నారు, ఈ మేరకు ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడాకారులకు 400 మీటర్లు,100 మీటర్ల పరుగు పందెం నిర్వహించి ఎంపిక చేశారు, జిల్లా నుండి దాదాపు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎస్సై మధవరెడ్డి జెండా ఊపి పరుగు పందెం పోటీలను ప్రారంభించారు, అనంతరం ఎస్సై మాట్లాడుతూ జీవితంలో కష్టపడటం అలవలవరుచుకుంటే ఫలితం దక్కుతుందని, ప్రస్తుత ఆధునిక సమాజంలో విద్యార్థులు అడ్వాన్స్డ టెక్నాలజీకి అలవాటు పడి శారీరక ఆరోగ్యం పట్ల ఆసక్తి చూపకుండా సోషల్ మీడియాకి బానిసలుగా మారడం జరుగుతుందన్నారు, విద్యార్థులు క్రీడలను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోసుకొని, నిత్యం వ్యాయామం చేయడం వల్ల చెడు వ్యసనాలకు పాల్పడకుండా మంచి అలవాట్లు దరిచేరుతాయన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, పీడీలు ఎస్ ప్రసాద్, ఎ, బాలయ్య, పీఈటీ లు రాజేందర్, మల్లేష్ క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



మరికల్ మేజర్ న్యూస్:మరికల్ మండల కేంద్రంలో శ్రీ వాణి విద్యా మందిర్ స్కూల్ దగ్గర శనివారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ వ్యక్తి వయసు అందాజ 60 సంవత్సరాలు ఉంటుందని తెలిపి వాహనదారులు మరికల్ పోలీస్ అధికారులకు సమాచారం అందించడం జరిగింది. ఘటన స్థలానికి చేరుకొని పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు నారాయణపేట జిల్లా ఆస్పత్రికి తరలించారు ఈ సంఘటనపై మరికల్ ఎస్సై రాము కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.